జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



శుక్రవారం | 24-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 491 పేజీలు: 4 వెల: రూ.7




# పోలీసు అమరవీరుల త్యాగాలను.. స్మరించుకుందాం

*** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి * ఎస్పీ మహేశ్వరరెడ్డితో కలిసి ఓపెన్ హౌస్ ప్రారంభం * పోలీసుల విధులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన * పలు పోలీస్‌స్టేషన్ల తనిఖీ**

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు23(వార్త):** అమర వీరుల త్యాగాలు స్మరించడం, గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విశాఖపట్నం రేంజ్ డీఐజి గోపినాథ్ జట్టి అన్నారు. అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో డీఐజీ పాల్గొని ప్రారంభించారు. ఆయుధ సంపతి, సాంకేతిక పరికరాలు, పోలీసు జాగిలాలు, బాంబు నిర్వీర పరికరాలతో పాటు ఇతర అధునాతన సాంకేతిక పరికరాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం రేంజ్ డీఐజీ మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలర్పించిన ఆశువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారిని ఆదర్శంగా తీసుకొని సేవా భావంతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాలు సాంకేతిక పరికరాలపై అవగాహనతో పాటు ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే దుష్ప్రభావాలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. శక్తి యాప్ పోలీసు సేవలతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగపడే డయల్ 112, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ సేఫ్టీ 181, ఈగల్ 1972, శక్తి యాప్ ద్వారా అందిస్తున్న సేవలు, ఎస్ఓఎస్ బటన్ వంటి అత్యవసర నెంబర్లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే మహిళా చట్టాలు గుడ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు వంటి అంశాలపై అవగాహన ఉండాలన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 31 వరకు జరిగే ప్రతి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.











# ఈసారి మరింత వేడుకగా.. రథసప్తమి



*** సూర్యనారాయణస్వామి దేవస్థానాన్ని అందంగా తీర్చిదిద్దుతాం * రథసప్తమి వేడుకలతో పాటు జిల్లా ఉత్సవాలు * శ్రీకాకుళం ఉత్సవాలు ఏడురోజులు నిర్వహిస్తాం * రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అరసవల్లి, అక్టోబరు23(వార్త):** సూర్యనారాయణస్వామి దేవస్థానంలో మరింత వేడుకగా రథసప్తమిని నిర్వహిస్తామని, ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రథసప్తమి వేడుకలకు సంబంధించి అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యనారాయణ స్వామి ఆలయం అభివృద్ధికి ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. దేవస్థానంలో ఇంజనీరింగ్ అధికారుల కొరత ఉందని దేవాదాయ శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి తక్షణం ఏఈని నియమించాలని కోరారు. దీనికీ కమిషనర్ స్పందిస్తూ రెండు రోజుల్లో ఏఈని నియమిస్తామన్నారు. ఆలయాన్ని వాస్తు ప్రకారం శాస్త్రీయంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆలయ అర్చకులు, సుడా ఈఈ సుగుణాకరరావులను ఆదేశించారు. అనివెట్టి మండపం సీలింగ్ మోడరేటర్ చేయాలని, క్యూలైన్లు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. లోపలి వైపు ఫ్రీగా ఉండేలా చూడాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సెక్యూరిటీ, తదితర సిబ్బందికి జీత, భత్యాలు గూర్చి తెలుపగా కమిషనర్ తో మంత్రి ఫోన్‌లో మాట్లాడగా సమస్య పరిష్కరిస్తామని మంత్రికి వివరించారు. శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ అన్న ప్రసాదం కౌంటర్, పార్కింగ్, యాత్రికుల వసతి, మహతి ఆడిటోరియం, భక్తులు వేచి ఉండే హాలు నిర్మించాల్సిన ఉందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌పై కూలంకషంగా చర్చించడమైనదన్నారు. రథసప్తమికి ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశానంతరం ప్రైవేటు స్థలాలను మంత్రి పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు గొండు శంకర్, ఈఓలకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, ఆలయ ఈఓ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో జనవరి 25వ తేదీన రథసప్తమి వేడుకలు ఆదివారం వస్తుందని చెప్పారు. రథసప్తమి వేడుకలు గత ఏడాది కంటే ఈ యేడాది మరింత బాగా చేస్తామన్నారు. ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఆలయానికి ఉండే అవసరాలను గుర్తించి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రసాదం పథకం కింద ప్రతిపాదనలు పంపడమైనదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాలు అడుగుతున్నందున ప్రసాదం నిదులు మంజూరయ్యేందుకు ఆలస్యం అవుతుందన్నారు. ప్రసాదం నిధులు వచ్చేలోగా సిజిఎఫ్ ఫండ్స్‌తో ఆలయానికి అవసరమైన పనులు అభివృద్ధి చేస్తామన్నారు. పుష్కరిణిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. అన్నదాన సత్రంలో ప్రసాదాలు తయారు చేసి విక్రయాలు జరిపేందుకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, తలనీలాలు అర్పించడానికి కేశఖండన, స్నానాలు చేసేందుకు వసతి, దర్శనానికి వచ్చే భక్తులకు కొన్ని నిమిషాల పాటు ఉండే విధంగా వేచి ఉండే హాలు నిర్మించేందుకు ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడామన్నారు.దేవాలయానికి చుట్టుప్రక్కల ప్రైవేటు స్థలాలు కొన్ని దేవాలయం అభివృద్ధికి అత్యంత అవసరం కాగా ప్రైవేటు వ్యక్తులతో మాట్లాడడమైనదని, ప్రభుత్వ భూమి శ్రీకాకుళం లేదా అరసవల్లిలో ఇస్తామన్నారు. వచ్చే యేడాది రథసప్తమి వేడుకలతో పాటు శ్రీకాకుళం ఉత్సవాలు ఏడు రోజులపాటు పట్టణంలో అన్ని ప్రాంతాలు జరుగుతాయన్నారు. ఒక రోజు జరిగే ఉత్సవం మూడు రోజులకు చేసినట్లు చెప్పారు. వచ్చే రథసప్తమి, శ్రీకాకుళం ఉత్సవాలు కలిపి ఏడు రోజులపాటు ఉంటాయన్నారు. గతంలో ఉన్న చిన్న చిన్న లోపాలను సరి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రతి మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్

*** స్కాన్ చేసి కొనుగోలు చేయండి * లిక్కర్ నాణ్యత నిర్ధారణకు 'సురక్ష' యాప్ * లైసెన్సు లేకుండా గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు * జిల్లాలో బెల్ట్ షాపులను మూసివేయించాం * ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి**

**శ్రీకాకుళం, అక్టోబరు23(వార్త):** నాణ్యమైన లిక్కర్ సరఫరాకు, నాణ్యత నిర్ధారణకు 'సురక్ష' యాప్‌ను వినియోగించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సిహెచ్ తిరుపతి నాయుడు గురువారం తెలిపారు. వినియోగదారులు కల్తీ లేని మద్యం పొందేందుకు ఈ యాప్ కీలకమన్నారు. లైసెన్సుదారులు ప్రతి బాటిల్‌ను స్కాన్ చేసి విక్రయించాలన్నారు. ఈ యాప్ ద్వారా లిక్కర్ షాపుదారులు డిపో నుంచి వచ్చిన సరుకును షాప్ వద్దకే రాగానే స్కాన్ చేసి, కల్తీ లేని నాణ్యమైన ఉత్పత్తి వచ్చిందా అని నిర్ధారించుకునే అవకాశం కల్పించామన్నారు. ఆ తర్వాత మాత్రమే సరుకును షాప్‌లో అన్లోడ్ చేయనున్నారని, అదే విధంగా వినియోగదారునికి అమ్మే ముందు లైసెన్సుదారుడు బాటిల్‌ను స్కాన్ చేసి 'గుడ్' అని చూపితేనే అమ్మాలని సూచించారు. వినియోగదారులు కూడా తమ వద్ద ఉన్న బాటిల్‌పై అనుమానం ఉంటే సురక్ష యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఉత్పత్తి అసలైనదో లేదో తెలుసుకోవచ్చని తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం ప్రతి లిక్కర్ షాప్ ముందు క్యూఆర్ కోడ్ అమర్చినట్లు వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని బెల్ట్‌షాపులను మూసివేశామని, ఇకపై ఎటువంటి లైసెన్సు లేకుండా గ్రామాల్లో మద్యం విక్రయం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సుదారులు వినియోగదారులకు మూడు బాటిళ్లకు మించి అమ్మరాదన్నారు.

## తుని ఘటనపై సమగ్ర విచారణ చేయాలి : భారతిదివ్య



**ఇచ్ఛాపురం, అక్టోబరు 23(వార్త):** తుని ఘటన పై సమగ్ర విచారణ చేయాలని వైస్సార్సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య కోరారు. రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని, తాజాగా తుని ప్రాంతంలో జరిగిన దారుణ ఘటన సమాజం మొత్తాన్ని కుదిపేసిందని, ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకూడదని అన్నారు. ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీలు మహిళల భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవా లని, బాలికల కోసం అవగాహన కార్యక్రమాలు, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్‌లు, సైబర్ భద్రతపై విద్యా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి మద్దతుగా నిలవడం మన బాధ్యత అని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదంటే మహిళల భద్రత, బాలికల రక్షణ, సమాజంలో నైతిక విలువలపై అవగాహన పెరగాలని సూచించారు.

# జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, అక్టోబరు 23 (వార్త):** నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వాతావరణం శాఖ అంచనా ప్రకారం జిల్లాల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. జిల్లాలో విస్తరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా లెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ తో ఫోన్లో మాట్లాడియజిల్లాలో వర్షాభావ పరిస్థితులపై ఆరా తీశారు. వర్షాభావ పరిస్థితులు ఎప్పటి కప్పుడు అంచనా వేయాలని ప్రాణ, ఆస్తి నష్టం జరగ కుండా అవసరమైనచర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతాంగం అంతాఅప్రమత్తంగా ఉండి పంటలను వీలున్నంత సురక్షిత ప్రాంతాలలోభద్రపరుచుకోవాలని కోరారు. భారీ వర్షాలతో ఎక్కడెక్కడ వాగులు పొంగుతాయో అక్కడి ప్రజలను ముందస్తు చర్యలు చేపట్టాలని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలనిఆదేశించారు.ముఖ్యంగా వాతావరణ స్థితిగతులు అననుకూలంగా ఉండడంతో రైతాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తం అయి, వ్యవసాయ నిపుణులు చెప్పే సూచనలు పాటిస్తూ ధాన్యం నిల్వలను సురక్షిత ప్రాంతాలకుచేరవేస్తూ, అల్పపీడనం తగ్గు ముఖం పట్టేంత వరకూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ,నిమ్మడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్



కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, వ్యక్తిగతంగా అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదెకి ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, అక్టోబరు 23(వార్త):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు విజయోత్సవ సభ, సన్మానం కార్యక్రమం పిఆర్‌టియు, మిత్రపక్షాలైన ఆపస్ ఏపీటీఎఫ్ 1938 వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సంఘటి తంగా పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు సుఖాంత్ లిమ్మాయి అధ్యక్షతన కృష్ణ తేజ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతి కల్పించడం ప్రథమ కర్తవ్యం గా పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరలో పి ఆర్ సి కమిటీ వేయించడానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రతి ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ఆపరేటర్ మంజూరు చేయడానికి తన సాయి శక్తులకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనేక సమస్యలను ప్రస్తావిస్తూ వాటి సాధన దిశగా నిరంతర కృషి చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు కట్టుబడి ఉన్నారని ఉద్ఘాటించారు.

కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సున్నా ముద్ది విశ్వనాథం , పి ఆర్ టి యు జిల్లా శాఖ అధ్యక్షులు తంగి మురళి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దానేటి కేశవరావు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నగిరి శరత్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రవికుమార్, రమేష్ పాణిగ్రహి , ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీలు సోమేశ్ ఆపస్ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జోనల్ ప్రెసిడెంట్ కొయ్య పద్మనాభం రెడ్డి, పిఆర్టియు మండల శాఖ ప్రధాన కార్య దర్శి మాసుపత్రి చంద్రశేఖర్, ఆపస్ మండల శాఖ అధ్యక్షులు శంకర్, ఆపస్ ప్రధాన కార్యదర్శి ఎం.తారకేశ్వరరావు, ఏపీటీఎఫ్ 1938 గౌరవ అధ్యక్షులు కే సత్యమయ్య , ఉపాధ్యక్షులు పాండవ కామరాజు, ప్రధానోపాధ్యాయులు కె.సూర్యా రావు, జాడు ప్రకాశరావు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే 'సింధూర జలసిరి'

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, అక్టోబరు 23(వార్త):** ప్రజల దాహార్తిని తీర్చేందుకే "సింధూర జలసిరి"ని, సింధూర జలసిరి ప్రాజెక్టుని, సరైన రీతిలో ఉపయోగించుకోవాలని పలాస శాసన సభ్యులు గౌతు శిరీష పేర్కొన్నారు. గురువారం పలాస టిడిపి కార్యాలయంలో "సిందూర జలసిరి" సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పలాస మునిసిపాలిటీ కి ఎంతో శ్రమించి సాధించిన సింధూర జలసిరి ప్రాజెక్టు సరైన రీతిలో ఉపయోగించుకోవాలని, మన ప్రాంతంలో కిడ్నీ సంబంధిత వ్యాధులకు మనం త్రాగే నీరు కూడా ఒక కారణమని, అందుకే స్వచ్ఛమైన నీళు అందించే బాధ్యత తీసుకున్నామని తెలిపారు. ప్రజలు దీన్ని వినియోగించేలా నాయకులు అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు,కాలువలు నిర్మాణానికి ప్రాముఖ్యత ఇవ్వాలని అందుకు కావలసిన నిధులు తేవడానికి నా వంతు కృషి చేస్తానని మాట ఇస్తున్నానని భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక ఎన్నికలో మనం పనులు చేసి ప్రజలకు ఓటు అడగడానికి వెళదామని చెప్పారు. అందుకు ఆయా వార్డు ముఖ్య నాయకులు,ఇంచార్జిలు సంబంధిత అధికారులకు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ



బాబూరావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలాస మున్సిపాలిటీ కమిషనర్ నడిపేన రామారావు, టిడిపి బీసీ నాయకుడు లోడగల కామేశ్వరరావు, సప్ప నవీన్, టిడిపి ముఖ్య నాయకులు,ఈ పరిధిలోని వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను తిప్పికొడదాం




**పోలాకి, అక్టోబరు 23(వార్త):** రాళ్లపాడు-గొల్లలవలస-దీర్ఘాశి క్లస్టర్ పరిధిలో నిర్వహించిన రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమంలో యువ నాయకుడు డా. ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రజా మద్దతు తెలియజేస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని ప్రజల ప్రతిఘటనతో వెనక్కి తీసుకునేలా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, వారి ద్వారా పాలన సాగించేలా వైఎస్సార్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని డా. కృష్ణ చైతన్య తెలిపారు. గ్రామ కమిటీల ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేసి, వివరాలను కేంద్ర కార్యాలయానికి పంపించాలని సూచించారు. అలాగే, కార్యకర్తలపై కూటమి నాయకులు లేదా అధికారులు అన్యాయం చేస్తే లేదా ఆక్రమణలు జరిగితే వాటిని డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, వికలాంగుల విభాగం అధ్యక్షులు చల్ల తవిటయ్య, ఇతర నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీడ్ బాల్స్‌తో అడవుల పెంపకం

**మందస, అక్టోబరు 23(వార్త):** సీడ్ బాల్స్‌తో అడవుల పెంపకం జరుగు తుందని మందస ఎఫ్బీఓ పి.లక్ష్మణమూర్తి అన్నారు. మందస బీట్ పరిధిలో గల రుక్కీ అడవుల్లో సీడ్ బాల్స్ విసిరి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము ఆదేశాల మేరకు సీడ్ బాల్స్ను అడవుల్లో విసరడం జరుగుతోందన్నారు. రకరకాల విత్తనాలతో ఈ సీడ్ బాల్స్ తయారు చేయడం జరుగుతోందన్నారు. సాంకేతికపరంగా ఈ బాల్స్‌తో అడవులు పెరుగుతాయ న్నారు. విత్తన బంతులను మంచి మట్టితో తయారు చేయడంతో పాటు వర్షా కాలంలో వీటిని విసరడంతో ఎక్కడ పడిన విత్తనాలు అక్కడే మొలకెత్తి, అడవులు విస్తారంగా పెరుగుతాయన్నారు. అడవుల పెంపకానికి ప్రతీ ఒక్కరూ ఇదే పద్ధతిని పాటించాలని ఆయన కోరారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి



**పలాస, అక్టోబరు 23(వార్త):** ప్రతి విద్యార్థికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కాశీబుగ్గ సిఐ పి సూర్యనారాయణ అన్నారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య స్కూల్ 9 వ తరగతి 60 మంది విద్యార్థిని విద్యార్థులు పిలిపించి వారికి ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్ అనగా పోలీస్ స్టేషన్ పని చేసే విధానం వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉంటేనే విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. పోలీసులు న్యాయ పరిధిలోనే పనిచేస్తారని, అందుకు కావలసిన పరికాలను వివరిస్తూ, వాటి పనితీరును వివరించారు.కార్యక్రమంలో ఎఎస్ఐ గణపతిరావు, సంజీవరావు పాల్గొన్నారు.

## ఆధార్ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్ఐఓ



**జలుమూరు, అక్టోబరు 23 (వార్త):** జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళా శాలలో నిర్వహిస్తున్న ఆధార్ సేవ కేంద్రాన్ని ఆర్ఐఓ సురేష్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. గురువారం కళాశాలకు చేరుకున్న ఆయన విద్యార్థుల ఆధార్ అప్డేట్ ప్రక్రియను ప్రిన్సిపల్ సారికతో కలిసి పర్యవేక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థిని గుర్తించి అప్డేట్ చేసే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కేంద్రాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రావులవలసలో ఉచిత వైద్య శిబిరం

**నరసన్నపేట, అక్టోబరు 23(వార్త):** రావులవలస సచివాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని మాకివలస పీహెచ్సీ వైద్య సిబ్బంది తెలిపారు. గురువా రం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేశామని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గౌరీ తెలిపారు. పీహెచ్సీ వైద్యులు సమ్మెలో ఉన్న కారణంగా తమ సిబ్బందితో కలిసి శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో 53 మందికి పరీక్షలు చేశామన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నూతన కళా వేదికను ప్రారంభించిన ఎంపీడీవో

**సారవకోట, అక్టోబరు 23(వార్త):** సారవకోటలోని జెడ్పీ హైస్కూల్‌లో గురువారం నూతన కళావేదికను మండల ఎంపీడీవో కృష్ణమోహన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేందుకు కళా ప్రాంగణం లేక 10 సంవత్సరాలుగా ఇబ్బంది పడ్డారని హెచ్‌ఎం రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వం చొరవతో నిధులను గ్రాంట్ చేసి మూడు నెలల్లో నిర్మించారన్నారు. టీచర్ సత్యారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నువ్వలరేవు అప్రోచ్ రోడ్డుకు త్వరలో మోక్షం

**-అధికాకరులతో ఎమ్మెల్యే శిరీష సమీక్ష**

**పలాస/వజ్రపుకొత్తూరు, అక్టోబరు 23(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం నువ్వల రేవు, మంచి నీళ్ళపేట బ్రిడ్జి అప్రోచ్ రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష నేత్రుత్వంలో మోక్షం లభించనుంది. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. టీడీపీ హయాంలో ఆ ప్రాంత ప్రజల ప్రయాణ కష్టాలను దూరం చేసేందుకు అప్పటి ఎమ్మెల్యే, తన తండ్రి గౌతు శ్యామసుందర శివాజీ కృషి చేశారన్నారు. ఈ నేపథ్యంలో మంచినీళ్ళపేట గ్రామం వైపు అప్రోచ్ రోడ్డు పూర్తయ్యిందన్నారు.

అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ పనులను నీరు గార్చి, ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. అయితే అభ్యంతరంగా నిలిచిన ఆ పనులను పూర్తిచేసేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అప్రోచ్ రోడ్డు నిర్మాణం, నిర్వాసితుల సమస్యలు, ప్రత్యామ్నాయం, పరిహారం తదితర అంశాలపై చర్చించారు.






## మృతుల కుటుంబాలను పరామర్శించిన శివాజీ

**పలాస, అక్టోబరు 23(వార్త):** ఇటీవల కాలంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ గురువారం పరామర్శించరు. పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలంలో ఈ మధ్య కాలంలో మరణించిన గడూరు గ్రామం కోడ వరలక్ష్మి, సాతుపల్లి భానుమతి, పొట్టి పితాంబరం, ఒంకులూరు గ్రామం చిడిపల్లి రామారావు, నర్తు సింహాద్రి, అక్కుపల్లి గ్రామం సాగూరు గణపతి రావు వారి కుటుంబాలను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాల సభ్యులను కలిసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## శ్రీముఖలింగేశ్వరుడి దర్శనానికి అడ్డుకట్ట వేస్తున్న ట్రాఫిక్



**జలుమూరు, అక్టోబరు 23(వార్త):** దక్షిణ కాశీగా శ్రీముఖలింగ క్షేత్రం పేరుగాంచింది. స్వామిని దర్శించుకునేందుకు తండోపతండాలుగా వస్తున్న భక్తులకు ట్రాఫిక్ అడ్డుకట్ట వేస్తోంది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో జనులు అసహనానికి గురవుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వాహనాల రావడమే కాకుండా స్థానికంగా రాకపోకలు చేస్తున్న బండ్లతో తరుచూ ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. దీని పరిష్కారానికి అధికారుల చర్యలు అవసరం.

## నరసన్నపేటలో జలమయమైన రోడ్డు



**నరసన్నపేట, అక్టోబరు 23(వార్త):** నరసన్నపేట పట్టణ పరిధిలోని బైరాగి వీధి, గర్ల్స్ హై స్కూల్, న్యూ స్టేట్ బ్యాంకు వీధిలో రోడ్డు గురువారం కురిసిన వర్షానికి జలమయంగా మారింది. ఈ బురద నీటిలోనే విద్యార్థులు స్కూలలోనే, ఇతర పనుల మీదు వెళ్తున్న వారు ఇబ్బంది పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు నానా అవస్థలు పడుతూ వెళ్తున్నారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని నీరు నిలవ లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## మందస పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**మందస, అక్టోబరు 23(వార్త):** మందస పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీసు అమరవీరుల స్మారక వారోత్స వాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో పోలీసుల పాత్ర కీలకమైనదన్నారు. పోలీసు వ్యవస్థ పనితీరు గురించి వివరించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. స్టేషన్‌లో గల ఆయుధాలు ఏ విధంగా వినియోగిస్తారు, ఎలా వినియోగిస్తారు.. తెలిపారు. పోలీసుల వినియోగించే టెక్నాలజీ, విధుల నిర్వహణ వివరించారు. కార్యక్రమంలో బాలిగాం ఆదిత్య, హరిపురం శాతవాహన కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు సమాజంపై అవగాహన ఉండాలి



**మందస, అక్టోబరు 23(వార్త):** విద్యార్థినిలు సమాజంపై అవగాహన ఏర్పరుచుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ పెద్దింటి అరుణ, గురుకులం ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి అన్నారు. మందస మండలంలోని భైరిసారంగపురం పంచాయతీలోని రాధాకృష్ణపురం సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో భేటీ బచావో-భేటీ పడవో అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిల్లలకు ఋతుక్రమము సమయంలో తీసుకోవాల్సిన పరిశుభ్రతను తెలిపారు. అదేవిధంగా గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సమాజంలో పిల్లలపై జరుగు అకృత్యాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆడ పిల్లలకు చదువు పట్ల, దాని వలన జరుగు అభివృద్ధి పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ పెద్దింటి అరుణ, గురుకులం ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి, గురుకుల ఉపాధ్యాయులు, సూపర్ వైజర్ రాజేశ్వరి, అంగన్ వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులను పాటించండి

**సోంపేట, అక్టోబరు 23 (వార్త):** వ్యవసాయ సాగు చేస్తున్న రైతన్నలు వ్యవసాయాన్ని తేలికగా తీసుకోవద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. కంచిలి మండల వ్యవసాయ అధికారి కే సురేష్ ఆధ్వర్యంలో గురువారం బూరగాం, బొగబెని గ్రామాల్లో జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ సిహెచ్ వెంకట్రావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ తదితరులు రైతులతో సమావేశమై పలు అంశాలను గూర్చి చర్చించారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, నీటి లభ్యత, వ్యవసాయంలో కొత్తగా వస్తున్న ఆధునిక సాంకేతిక పద్ధతులు మొదలైనవి సమన్వయం చేసుకుంటూ రైతన్నలు పంటల సాగు పట్ల మనస్ఫూర్తిగా సాగు విధానాలను, వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సూచనలను అవలంబించాలని పేర్కొన్నారు. పంటలను తరచుగా పరిశీలించి లోపాలను గుర్తించడం చాలా ముఖ్యమని అప్పుడే పంటను మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. వ్యవసాయం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం కనబరిచిన పంట తెగుళ్ల బారిన పడడం గానీ, పురుగుల బారిన పడడం గానీ జరిగి రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, సస్యరక్షణ, దోమపోటు అలాగే రాబోవు రబీలో పెసర మినుము నువ్వు మొదలైన పంటల యాజమాన్య పద్ధతులను గూర్చి విపులంగా వివరించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాలను స్వయంగా పరిశీలించారు.




## కోటి సంతకాల సేకరణ..రచ్చబండ పోస్టర్ ఆవిష్కరణ

**కోటబొమ్మాళి, అక్టోబరు 23 (వార్త):** కొత్తపల్లి, సరియాపల్లి, కురుడు పంచాయతీలో "ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం" పోస్టర్‌ను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, టెక్కలి నియోజకవర్గ ఇంచార్జి పేరాడ తిలక్‌ల అవిష్కరించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు హేమసుందర్ రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరావు, నాయకులు లక్ష్మణరావు, సోమేశ్వరరావు, అనసూయ, చలపతి, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు వినోద్, పెడాడ వెంకటరావు, బాగాది దివాకర్, జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్లు ఎంపీటీసీలు కాళ్ళ సంజీవ్, గొద్దు చిరంజీవి, పొన్నాడ మోహన్, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేల బావిలో పడి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

**నరసన్నపేట, అక్టోబరు 23 (వార్త):** నేల బావిలో పడి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన ఘటన నరసన్నపేటలోని దేశవానిపేటలో జరిగింది. గ్రామానికి చెందిన జనార్ధన్ (45) గత కొన్నేళ్లుగా మానసిక పరిస్థితి బాగులేదు. బుధవారం ఉదయం కనిపించకపోగా కుటుంబీకులు వెతికారు. సాయంత్రం నెలబావిలో శవమై తేలడంతో స్థానికులు కుటుంబీకులకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు డెడ్ బాడీని బయటకు తీశారు. బంధువుల ఫిర్యాదుతో ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు.



# గంజాయితో ఐదుగురి అరెస్టు

**కోటబొమ్మాళి, అక్టోబరు 23 (వార్త):** గంజాయితో పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని సిఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. గురవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నింధుతులను విలేకర్లు ముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాండ్రాడ పంచాయతీ నర్సింగపల్లి-తిలారు రోడ్డులో గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో వెళ్ళి వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. మండలం నిమ్మాడ జంక్షన్కు చెందిన సినిమింటి త్రినాధ్ బరంపురంలో ఉంటూ చెత్తను వేరు కొని జీవిస్తు గంజాయికి, మద్యానికి బానిసయ్యాడు. దీంతో బరంపురంనకు చెందిన సిగరెంట్టు వ్యాపారి విజయ్ పట్నాయక్ పరిచయం ఏర్పాడి. వీరిద్దరూ గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలోని ఉదయగిరిలో కొనుగోలు చేసి ఆ గంజాయిని నిమ్మాడ తదితర ప్రాంతాల్లో గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న వ్యక్తులకు విక్రయిస్తుంటాడు. త్రినాధ్ తన స్వగ్రామం నిమ్మాడ వచ్చినప్పుడు బెవర శ్రీనివాసరావు, తోట వెంకట్, సామ్రాట్ మండలలుతో పరిచయమై వారి వద్ద గంజాయిని కొనుక్కొని సేవిస్తుంటారు. వీరికి గంజాయి అవసరం రాగా త్రినాద్కు ఫోన్ చేయటంతో ఉదయగిరిలో నాలుగు కేజీల 850 గ్రాముల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తి వద్ద గురువారం కొనుగోలు చేసి ఐదు ప్యాకెట్లుగా చేసుకొని నిమ్మాడ జంక్షన్ తిలారు రోడ్డుకు తీసుకువచ్చారు. అక్కడ ఉన్న ప్యాకెట్లు విక్రయిస్తున్న సమయంలో ఎస్ఐ, సిబ్బంది వారిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వారి ఉన్న సుమారు ఐదుకేజీల గంజాయితో పాటు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను పాతపట్నం జర్జి ముందు హాజరుపరుచుతామని ఆయన తెలిపారు.





## 30 వరకు ఆధార్ సేవలు..వినియోగించుకోండి

**జలుమూరు, అక్టోబరు 23 (వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్ధులకు నిర్వహిస్తున్న ఆధార్ అప్డేట్ నమోదు కార్యక్రమం అక్టోబర్ 30వ తేదీ వరకు కొనసాగిస్తున్నామని ఎంఈఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. గురువారం జలుమూరు మండలం చల్లవానిపేట జడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క హెచ్ఎం విద్యార్థుల ఆధార్ నమోదు పట్ల తగు శ్రద్ధ వహించాలని సూచించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న విజిలెన్స్ ఎస్పీ



**కోటబొమ్మాళి, అక్టోబరు 23 (వార్త):** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లిని జిల్లా విజిలెన్సు ఎస్పీ బి. ప్రసాదరావు, సిఐ సతీష్లు గురువారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం కొత్తమ్మతల్లి ఈవో రాధాక్రిష్ణ, ఆలయ చైర్మన్ కోరాడ గోవిందరావు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. అలాగే అలయ ప్రాంగణంలో సుమారు 2వేలు మందికి ఆలయ అధికారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## మఖరజోలలో వైకాపా రచ్చబండ

**మందస, అక్టోబరు 23(వార్త):** మఖరజోలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బమ్మిడి ధర్మారావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ కూటమి దౌర్భాగ్యానికి నిదర్శనమన్నారు. ప్రజలకు మేలు చేసే విధంగా పరిపాలించాల్సిన ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కోటి సంతకాల పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, వీరగున్నమ్మపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ, ఎస్టీ విభాగం అధ్యక్షుడు సవర నీలకంఠం, పితాతొళి సర్పంచ్ ప్రతినిధి చింతాడ గణపతి, మాజీ సర్పంచ్ లు బాడ జగన్నాయకులు, మద్దిల రామారావు, సనపల అశోక్, బమ్మిడి సోమేశ్వరరావు, బమ్మిడి భూపతి, గుంపు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు లోళ్ల రాజేష్

**సోంపేట, అక్టోబరు 23 (వార్త):** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ మనసున్న మారాజు అని ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు పేర్కొన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా తక్షణమే స్పందించే రాజేష్ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న కవిటి మండలం వరక గ్రామానికి చెందిన ప్రియా ప్రవీణ్ కోసం రక్తదానం చేసేందుకు స్వయంగా సిద్ధపడ్డారు. సోంపేటలో గురువారం ఉద్దానం బ్లడ్ బ్యాంక్ ద్వారా రాజేష్ ఒక యూనిట్ రక్తాన్ని అందజేశారు. ఇదే కాకుండా పేదల విషయంలో పెద్ద మనసుతో సహాయం చేయడం రాజేష్ కు వెన్నతో పెట్టిన విద్య అని కొనియాడారు. రాజేష్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.రక్తదాన కార్యక్రమంలో గుజ్జల శంకరరావు, రవీంద్ర వర్ధన్, ఉమాపతి, బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు గున్న ధనుంజయం, సనపల పృధ్వి తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం దృష్టికి విద్యారంగ సమస్యలు

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె**

**సోంపేట, అక్టోబరు 23 (వార్త):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు గురువారం కంచిలి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది, పక్కనే ఉన్న ఉన్నత పాఠశాల సిబ్బందితో పలు విషయాలపై చర్చించారు. వసతి,, విద్య, ఉద్యోగ సమస్యలను సిబ్బంది ఏకరువు పెట్టారు. ఏళ్ల తరబడి సమస్యలపై సంఘాలు పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవ డం విద్యా వ్యవస్థకు గుదిబండగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై తప్పకుండా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు.



## దాకారాపల్లికి శ్మశానం ఏర్పాటు చేయండి

**సోంపేట, అక్టోబరు 23 (వార్త):** కంచిలి మండలం దాకరాపల్లి గ్రామానికి అలాగే దాకరాపల్లి కాలనీకి ఇప్పటివరకు శ్మశాన వాటిక లేకపోవడం అక్కడి ప్రజలకు తీవ్ర సమస్యగా మారిందని సిపిఐ నేత సాలిన నారాయణస్వామి పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలతో గురువారం సాయంత్రం సమావేశం అయ్యారు. శ్మశాన వాటిక లేక వ్యక్తులు మరణించిన సందర్భాల్లో అంత్యక్రియలకు తీవ్ర ఇక్కట్ల ఎదుర్కోవడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చుట్టుపక్కల పోరంబోకు భూమి ఉందని అందులో కొంత విస్తీర్ణాన్ని శ్మశాన వాటిక కోసం ప్రభుత్వం వెంటనే కేటాయించాలని కోరారు.



# తహసీల్దార్‌తో గిరిజనులు, ప్రజా సంఘాల నాయకుల భేటీ



**మందస, అక్టోబరు 23(వార్త):** మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ ను గిరిజనులు, గిరిజన నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కలిశారు. మందస మండలంలోని కొండలోగాం రెవెన్యూ పరిధిలోగల చాపరాయికాలనీ గ్రామానికి చెందిన సవర మాధవరావు సాగు చేస్తున్న భూములు, ఆయన కుటుంబ సభ్యులు సాగు చేస్తున్న భూములపై చర్చించారు. ఇరుపక్షాల భూపత్రాలు తహసీల్దార్ పరిశీలన చేసి న్యాయం ఎవరి పక్షాన ఉందో తేల్చి చెప్పాలని పలు ప్రజా సంఘాల పార్టీల నాయకులు సీపీఐ(ఎంఎల్) జనశక్తి నాయకులు కోనేరు రమేష్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యధర్శి తామాడ సన్యాసిరావు, ఏఐకేఎం రైతు సంఘం జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు, గిరిజన సంఘ నాయకులు సవర నరసింహులు, మాజీ ఎంపీటీసీ సవర చంద్రశేఖర్, సవర హరిక్రిష్ణ, సవర బాలక్రిష్ణ, సీఐటీయు నాయకుడు ఎన్.గణపతి డిమాండ్ చేశారు. వారితో పాటు గిరిజనులు, బాధితులు కూర్మారావు, జయరాజ్, నారాయణ, సావిత్రి పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546